# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 25 డిసెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


ఘనంగా పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకలు



2



## గ్రామ అవసరాల మేరకు..

# అభివృద్ధి పనులు చేపట్టాలి

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, డిసెంబర్ 24( నినాదం న్యూస్):** గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం మంత్రి, రఘునాధపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని

మిగతా2లో



## ఆ ప్రిన్సిపాల్ మాకొద్దంటూ..

### 18 కి.మీ. పాదయాత్ర చేసిన విద్యార్థులు

నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులను మానసిక వేధింపులకు గురి చేస్తూ హింసకు పాల్పడుతున్నారు. తాజాగా ఓ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు.. ఆ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ ఏకంగా 18 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.

వివరాలు 2 లో

## కాంగ్రెస్ పార్టీకి

# డిపాజిట్లు కూడా రావు

### మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. హరీశ్‌రావు నేషనల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చట్టం నీకు, కాంగ్రెస్ నాయకులకు

మిగతా2లో



## రాచకొండ ఏసీపీ

# ప్రత్యేకపూజలు

### ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఏసీపీ కరుణాకర్ రావు

ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ ఏసీపీ శ్రీలత కరుణకర్ రావు కుటుంబ సభ్యులతో ఉమా మహేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని కొనియాడారు.

వివరాలు 2 లో



# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

**(మొదటిపేజీ తరువాయి..)**

మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు.కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ ఏసీపీ ప్రత్యేకపూజలు

**● ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఏసీపీ కరుణాకర్ రావు**



**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ ఏసీపీ శ్రీలత కరుణకర్ రావు కుటుంబ సభ్యులతో ఉమా మహేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, ఈ వో శ్రీనివాస చారి, డైరెక్టర్ పవన్ కుమార్, అంజి ఆధ్వర్యంలో తో కలిసి విరాళంగా రూ. 5 వేలు 116లు అందజేశారు. చైర్మన్ వీరమాధవ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఆలయ అర్చకులు దేవాలయ సిబ్బంది స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజించాలని, దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో ఆలయ చుట్టూ గార్డెన్ పార్క్ సుందరంగా ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. నూతన సంవత్సరం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకలు

**మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతకు అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగం నాలుగో రోజు డిసెంబర్ 24న నిర్వహించిన కార్యక్రమంలో ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము పాల్గొని మాట్లాడారు. బ్రహ్మర్షి పత్రీజీ అత్యంత సులువుగా ఆత్మజ్ఞానాన్ని అతి సామాన్యులకు కూడా అందించిన గొప్ప గురువు అని కొనియాడారు. మన ఆలోచనలే అన్నింటికి మూలమని తెలియజేసారు. అనంతరం బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయని తెలిపారు.



సానుకూల ఆలోచనల ద్వారా ఏదైన సాధించవచ్చునని తెలియజేసారు. అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ అంజయ్య మాట్లాడుతూ... విద్యార్థులకు ఆత్మవిద్యయే అసలైన విద్యఅని. విద్యావ్యవస్థలోకి ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మనిషి విజయం సాధించాలంటే ఏమీ చేయాలి? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలని అనే విషయాల గురించి అద్భుతంగా వివరించి. ధ్యానులు,యువతకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. లక్షలాది ప్రజలు, ధ్యానుల మధ్య రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత కోలాహాలంగా జరుగుతోంది. యాగంలో 4 వ రోజు డిసెంబర్ 24 న నిర్వహించిన పలు కార్యక్రమాలు అందిరనీ విశేషంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్, శ్రేయన్స్ దాగా ఫౌండ్ వ్యవస్థాపకురాలు శ్రేయన్స్ దాగా, పిరమిడ్ వ్యాలీ ట్రస్టీ సాయి కృపా సాగర్, పి ఎం సి హిందీ డైరెక్టర్ రామారాజు, అనువాదకురాలు స్వర్ణలత, లైఫ్ కోచ్ డెనిషా, సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టేషన్ అంటే ఏమీటి, మ్యానిఫెస్టేషన్ ఎలా చేయాలి, మ్యానిఫెస్టేషన్ ద్వారా మనం అనుకున్నది ఎలా సాధించాలి అనే విషయాల గురించి అద్భుతంగా తెలియజేసి చక్కటి జ్ఞానాన్ని అందించారు.

# కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు..

**(మొదటిపేజీ తరువాయి..)**

చుట్టమా రేవంత్ రెడ్డి..? సినీ నటుడు అల్లు అర్జున్ విషయంలో చూపుతున్న చొరవను అన్ని వర్గాల మీద చూపాలనే బీఆర్ఎస్ కోరుతున్నది. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి కేసులు పెడుతున్నట్లుగా కనబడుతున్నది. రేవతి అనే మహిళ చనిపోవడం దురదృష్టకరం. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 50 మందికి పైగా గురుకుల పిల్లలు చనిపోతే ఇంత వరకు స్పందన లేదు. ఆ పిల్లల ప్రాణాలకు విలువ లేదా సీఎం రేవంత్ రెడ్డి. ఆ పిల్లల తల్లిదండ్రులకు ఎందుకు ఒక్క రూపాయి ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు..? ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా మీరే ఉన్నారు కదా..? అని సీఎంను హరీశ్‌రావు నిలదీశారు.

నీ తమ్ముడి అరాచకాల వల్ల చనిపోతున్నానని సూసైడ్ నోట్ రాసి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఇంత వరకు నీ తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి కదా..? చట్టం నీకు చుట్టమైందా..? 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు చనిపోతే నీలో చలనం లేదు. 450 మందికి పైగా రైతులు చనిపోతే నీలో స్పందన లేదు. కానీ ఒక వ్యక్తిని టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేయడం వల్ల రాష్ట్రం ఇమేజ్ దెబ్బతిని నష్టం జరిగే అవకాశం ఉంది. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలంతా రేవంత్‌తో ఫొటో దిగారు. వాళ్లే అల్లు అర్జున్ ఇంటి మీద దాడి చేశారు. సిద్దిపేటలో కూడా గూండాలతో నా క్యాంపు ఆఫీసు మీద దాడి చేయించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రశ్నించే గొంతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తున్నది. భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రశ్నించకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి తెలంగాణలో ఎప్పుడూ లేదు. రాయలసీమ తరహా ఫ్యాక్షనిస్టు సంస్కృతిని తెలంగాణలో తెచ్చి రేవంత్ రెడ్డి లా అండ్ ఆర్డర్‌ను కుప్పకూలుస్తున్నడు. ఈ సంస్కృతిని తెలంగాణ సమాజం, తెలంగాణ ప్రజలు హర్షించరు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# ఆ ప్రిన్సిపాల్ మాకొద్దంటూ..

**● 18 కి.మీ. పాదయాత్ర చేసిన విద్యార్థులు**

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపాళ్ల ప్రవర్తన మారడం లేదు. నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులను మానసిక వేధింపులకు గురి చేస్తూ హింసకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనలపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నోరు విప్పడం లేదు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా ఓ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు.. ఆ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ ఏకంగా 18 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో వెలుగు చూసింది. బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అనుచితంగా ప్రవర్తిస్తూ, వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్నాడు. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేని విద్యార్థులు.. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించి, తమ సమస్యలను వివరిస్తామని బాధిత విద్యార్థులు పేర్కొన్నారు.



# విద్యలో ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలన్న పత్రీజీ

- పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శ్రేయన్స్ దాగా
- మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయి
- బుద్ధ సీఈవో, క్వాంటం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్
- ధ్యానులను ఆకట్టుకుంటున్న యోగా, వేద పఠనం, సంగీత నాధ ధ్యానం
- ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము
- యాగంలో విజయవంతంగా ట్రూత్ ఫర్ యూత్ కార్యక్రమం



**మహేశ్వరం, డిసెంబర్ 24 నినాదం :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతకు అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగం నాలుగో రోజు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓయూ రాము పాల్గొని మాట్లాడారు. బ్రహ్మర్షి పత్రీజీ అత్యంత సులువుగా ఆత్మజ్ఞానాన్ని అతి సామాన్యులకు కూడా అందించిన గొప్ప గురువు అని కొనియాడారు. మన ఆలోచనలే అన్నింటికి మూలమని తెలియజేసారు. తాను ధ్యాన మార్గంలోకి ఎప్పుడు వచ్చారు, ఎందుకు వచ్చారు అనే విషయాలను తెలియజేసారు. అనంతరం బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మన ఆలోచనలే వాస్తవ రూపం దాలుస్తాయని తెలిపారు. సానుకూల ఆలోచనల ద్వారా ఏదైనా సాధించవచ్చునని తెలియజేసారు. ధ్యాన సాధనతో మన జీవిత ధ్యేయం తెలుస్తుందన్నారు. యువత పరిమిత నమ్మకాలను వదిలిస్తే ఏదైన చేయగలరని సూచించారు. అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మవిద్యయే అసలైన విద్య అని, విద్యా వ్యవస్థలోకి ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తీసురావాలని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మనిషి విజయం సాధించాలంటే ఏమీ చేయాలి? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలని అనే విషయాల గురించి వివరించి, ధ్యానులు, యువతకు జ్ఞానాన్ని అందించారు. నిర్వహిస్తున్న యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ముద్రలు, చక్రాలు గురించి అద్భుతంగా వివరిస్తున్నారు .అలాగే చైతన్య, మాస్టర్ తేజాలు అద్భుతంగా వేదపఠనం చేసి ధ్యానులకు అద్భుతమైన వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు మ్యూజిక్ డైరెక్టర్ సంజయ్ కింగ్ బృందం ప్రదర్శిస్తున్న సంగీత నాద ధ్యానం ధ్యానులను ఉర్రూతలూగిస్తుంది. ధ్యానులు, మాస్టర్లు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తాము చేస్తున్న ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎస్.హన్మంత్ రావు తమ బృందంతో పాల్గొని జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే నాగర్ కర్నూల్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ తిరుపతియ్య, సిద్దిపేట సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఈశ్వరయ్య, కొనసీమ జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎన్.విజయభాస్కర్ రెడ్డి, చిత్తూరు జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ హరినాథ్ బాబులు తమ బృందాలతో పాల్గొని తమ జిల్లాలో ధ్యాన విస్తరణకు తాము చేస్తున్న, అలాగే చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. మ్యానిఫెస్టేషన్ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్, బెంగళూరు పిరమిడ్ వ్యాలీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శ్రేయన్స్ దాగా, పిరమిడ్ వ్యాలీ ట్రస్టీ సాయి కృపా సాగర్, పీఎంసీ హిందీ డైరెక్టర్ రామారాజు, అనువాదకురాలు స్వర్ణలత, లైఫ్ కోచ్ డెనిషా, సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టేషన్ అంటే ఏమిటి, మ్యానిఫెస్టేషన్ ఎలా చేయాలి, మ్యానిఫెస్టేషన్ ద్వారా మనం అనుకున్నది ఎలా సాధించాలనే విషయాల గురించి తెలియజేసి జ్ఞానాన్ని అందించారు.

## అర్థశాస్త్ర విభాగంలో బేతు సుధాకర్ చారికి డాక్టరేట్



**గరిడేపల్లి,డిసెంబర్ 24(నినాదం న్యూస్):** ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగంలోని పరిశోధకులు బి.సుధాకర్ చారి కి పిహెచ్. డి.డాక్టరేట్ అవార్డ్ ప్రదానం చేశారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లచ్యతండాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ కి ప్రొఫెసర్ బి.నారాయణ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ అగ్రికల్చరల్ గ్రోత్ అండ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ డిస్పారిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేసి పరిశోధన గ్రంథాన్ని రూపొందించి ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సమర్పించారు.అంతేకాకుండా పలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో వివిధ పరిశోధన పత్రాలను సమర్పించి,ఆర్టికల్స్ జర్నల్స్ లో ప్రచురితమైనాయి. జేర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు బేతు కోటయ్య %ఉ% బుచ్చమ్మ కుమారుడు బేతు సుధాకర్ చారి.తల్లిదండ్రులు దినసరి కూలీలుగా పని చేస్తూ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు.తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని అంబేద్కర్ సూచించిన చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తన జీవితాన్ని ఉన్నతంగా మార్చుకునేందుకు అంచెలంచెలుగా చదివి ఉన్నత స్థానాన్ని పొందారు. వ్యవసాయ కూలీలుగా మరియు ఉన్నటువంటి కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నారు.అక్షర జ్ఞానం లేని తల్లిదండ్రులు తమ కొడుకు డాక్టరేట్ పొందటాన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానిస్టేబుల్ సెలెక్ట్ అయినప్పటికీ జాయిన్ కాకుండా తన లక్ష్య సాధన గ్రూప్స్ సాధించాలని ఉన్నత చదువులపై దృష్టి సారించి 2016 గ్రూప్ 2 నోటిఫికేషన్ లో ఫలితాలలో ఒకటి,రెండు మార్క్స్ లోతో మిస్సయింది. టీఎస్ఎస్పీడీసీఎల్ లో జెఏఓ మెరిట్ లిస్టులో ఉన్నప్పటికీ టెక్నికల్ సర్టిఫికెట్ లేకపోవటం వల్ల ఆ జాబ్ వదులుకోవాల్సి వచ్చింది. అనంతరం పంచాయతి సెక్రటరీ నోటిఫికేషన్ లో సెక్రటరిగా సెలెక్ట్ కావటంతో విధులలో చేరారు.గత గ్రూప్ 2 ఎగ్జామ్ లో గెజిటెడ్ హోదా సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టరేట్ సాధించిన సుధాకర్ చారిని కుటుంబ సభ్యులు,అధ్యాపకులు, స్నేహితులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తోటరామారావు



**ఖమ్మం, డిసెంబర్24( నినాదం న్యూస్) :** తమ తల్లిదండ్రుల పోషణ నిమిత్తం వృత్తి రీత్యా బైక్ మెకానిక్ గా జీవనాన్ని కొనసాగిస్తున్న గోరీగా హరీష్ అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఆ కుటుంబ సభ్యులకు తీరని శోకసముద్రం! కన్నీటి పర్వంతమైన ఆ కుటుంబ సభ్యులను 48 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు గారు ఓదార్చే ప్రయత్నం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ(10,000) పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి గోరిగే హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది.

## యాదవుల ఐక్యతతో రాజకీయంగా ఎదగాలి

**- యూత్ జిల్లా అధ్యక్షులు బొంతల శ్రీకాంత్ యాదవ్**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** యాదవులు ఐక్యతతో రాజకీయంగా ఎదగాలని యాదవ మహసభ యూత్ జిల్లా అధ్యక్షులు బొంతల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం వెంకటాపురం మండలం కేంద్రంలో యాదవ మహాసభ మండల అధ్యక్షులు కాగిత రవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హజరై మాట్లాడారు. వెంకటాపురం మండలం కేంద్రంలో యాదవులు మెజారిటీ గా ఉన్నప్పటికీ రాజకీయంగా ఏ పార్టీ గుర్తింపు ఇవ్వక పోవడానికి కారణం యాదవులు ఐక్యతను చాటకపోవడమేనన్నారు. రాజకీయ పార్టీలు యాదవులను గుర్తించలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురంలో కనీసం యాదవ భవన్ నిర్మానానికి సహకరించలేక పోయారని ఇప్పటికైనా యాదవులలో ఐక్యత రావడం సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఇక్కడ ఏ పార్టీ టికెట్ ఇచ్చి ప్రాధాన్యతను చూపితే ఆ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి గెలిపిస్తామని ఆయన ఆశా బావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులుగా జంగిలి రవి యాదవ్ ప్రధాన కార్యదర్శి ఎల్లావుల మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు బొంతల సంపత్ యాదవ్ కోశాదికారి చీకుర్తి రమేష్ యాదవ్ గౌరవ సభ్యులుగా కొప్పుల ఐలు కొమురు యాదవ్ బోనాల కుమార్ యాదవ్ బైకని రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్త్య వాళిని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, డిసెంబర్ 24(నినాదం న్యూస్) :** డిండి మండల పరిధిలోని సింగరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ భార్య వడ్త్య వాళి ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, వాళి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి మార్గదర్శకుడు

- **పాప నాశనం పరిశుద్ధ క్రీస్తు జన్మం నేడే క్రిస్టమస్ జన్మదిన వేడుకలు**

**మణుగూరు, డిసెంబర్24 (నినాదం న్యూస్) :** ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి మార్గదర్శకుడిగా ఉంటాడని విశ్వాసుల నమ్మకం. మానవుల పాప నాశనం కొరకు క్రీస్తుయేస్తూ తన రక్తాన్ని చిందించి. ప్రతి రక్తపు బొట్టు నుంచి మానవులను పాపక్షమాపణ నుంచి సిద్ధించారు. దీంతో క్రీస్తు జన్మం యావత్తు ప్రపంచానికి వెలుగునిచ్చే రోజు. యేసు అనగా రక్షకుడు అని అర్థం నజరేయుడైన యేసుగా పిలవబడే ఆయన శిష్యులకు క్రైస్తవులని పేరు పెట్టాడు. క్రీస్తు అనే పదం గ్రీకు బాసులో క్రిస్టోస్( అభిశక్తు డు) నుండి పుట్టింది. క్రీస్తు జన్మించకు ముందే యేసు క్రీస్తు ఈ లోకానికి అవతారం మూర్తిగా మానవుల పాపములు నిమిత్తము రాబోతున్నాడని, అనేకమంది ప్రవక్తలు ముందుగానే బెత్లెహేము పురం లో ప్రకటించారు. జన్మించబోవు యేసు బెత్లెహేము పురంలో జన్మించి పోతున్నాడని ఆయన మనుషుల పాపాలను హరించగల గొప్ప దైవ కుమారుడని వారు ప్రకటించారు. ఏసుక్రీస్తు కూడా నేను అబ్రహాం పుట్టకముందే ఉండాలని చెప్పడం జరిగిందని వాళ్ళు ప్రకటించారు. ఏసుక్రీస్తు నామములో ఉన్న నామాలు దేవాలయాలు వాక్యము దేవుని కుమారుడు యెహోవా పవిత్రమైన నామాలు ఉన్నట్లు పవిత్ర



గ్రంథం బైబిల్ ద్వారా వ్యక్తమౌతుంది. స్వార్థపరులైన యూదా రాజులు ఏసు అద్భుత కార్యాలను చూడలేక యేసును అనేక ఇబ్బందులకు గురిచేసి, చివరికి ఏసుక్రీస్తును సిలువ వేయడం జరిగింది. ఆయన యెహోవా దైవ పుత్రుడు గనుక మానవుల పాప విముక్తి కోసం మూడవరోజు సమాధి నుంచి లేచి వచ్చాడని చరిత్ర బైబిల్ ద్వారా తెలుస్తుంది.

సిలువ వేయబడిన యూదా రాజులు మూడవరోజు వచ్చి సమాధిని తెరిచి చూడగా యేసు సమాధి లో లేకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన మానవ రూపంలో ఉన్న దైవ కుమారుడే ఈయన అభిషే కు డే పాప విమోక్తుడని కూడా యూదా రాజులు కూడా నమ్మడం జరిగింది. ఏసు బాలుడుగా భూమిపై జన్మించి 33 ఏళ్లు జన్మించాడు

**బాప్తిస్మము..** యేసు యోహాను ద్వారా బాప్తిస్మము పొందటం అప్పటినుండి ఏసు యొక్క పరిచర్య ప్రారంభమైంది. యెహోవా ఆజ్ఞ ప్రకారం యోధాని నదిలో యోహాను ద్వారా ఏసుక్రీస్తు బాప్తిస్మము పొందెను. ఏసు బాప్తిసం పొందిన దగ్గర నుండి లేచినప్పుడు ఆకాశము తెరచుకొని దేవుని ఆత్మ పావురం లాగా లేచి దిగి వచ్చింది. అతను దైవ కుమారుడని అతని యందు నేనున్నానని పరలోకము నుండి ఒక బిగ్గర స్వరము వినిపించింది. ఇదే విషయం పవిత్ర గ్రంథంలో మత్తయి సువార్త లో కనిపిస్తుంది యేసు పరిచర్యకు సంబంధించిన ప్రదేశాలు గలియ సమరయ ప్రాంతాలు ఏసు ఎక్కువగా పర్యటించారు. గలీలు ఏసు అనేక అద్భుత కార్యాలు చేసి బోధనలు చేసి ప్రజలను పాప విముక్తుల నుంచి కాపాడడం జరిగింది.

**యేసు జన్మస్థలం..** ఏసుక్రీస్తు జన్మస్థలం ఇజ్రాయిల్ లో బెత్లెహేము పురంలో జన్మించినట్లు పవిత్ర గ్రంథం ద్వారా విషయం బయల్పడింది. ఏసు పుట్టిన సమయంలో నిశ్చితార్థం చేసుకున్న మరియ జోసెఫ్ అతని తల్లిదండ్రులు నగరానికి వచ్చినప్పుడు ఆ సత్రం అంతా ప్రజలతో నిండిపోయింది. జెరూసలేంకు దక్షిణాన 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పవిత్ర భూమి యొక్క సారవంతమైన సున్నపురాయి ఉన్న ప్రదేశం బెత్లెహేము పురంలో జన్మించారు.

**ఏసు బోధనలు..** నీతి కోసం హింసను అనుభవించిన వారిదే దేవుని రాజ్యము గనుక వారు ధన్యులు. నరహత్య చేయకూడదు ఇబ్బంది పెట్టకూడదు పరులు సొమ్ముకు ఆశించవద్దు విశ్వాసమున్నవారు మట్టి కొండను కూడా కదిలించవచ్చని విశ్వాసంతో ఏదైనా చేయవచ్చని దేవుడు బోధించాడు. మనసు పూర్తిగా ప్రార్థిస్తే మీరు అడిగినవన్నీ దేవుడు మీకు సమకూర్చడం ఆయన విధి

పాప క్షమాపణ కోసం యేసు సిలువ వేయబడ్డాడు..

మానవుల పాప క్షమాపణ కోసం యేసు దైవ లోకం నుంచి భూలోకానికి రావడం జరిగింది. ఆయన జన్మము ఆయన మరణము యావత్ ప్రపంచానికి రక్షణ రోజుగా నిలిచిపోయింది. యేసు చనిపోవడానికి పుట్టాడని అతను దేవుని గొర్రె పిల్లగా జన్మించాడని ముందుగానే యూదా రాజులు ప్రకటించారు. యేసు శిలువపై బలిదానం చేయడానికి మాత్రమే బెత్లెహేములో జన్మించాడని, ఏసుప్రభు మరియు మనకు దేవునితో సహసాన్ని అందించిన మహోన్నత వ్యక్తి క్రీస్తు యేసుని బైబిల్ గ్రంథం ప్రకటిస్తుంది. పశు వుల పాకలో చిన్న తొట్టిలో జన్మించిన క్రీస్తు అనుచరులు ఆయన్ని గుర్తించి ఈ వార్తను యూదా రాజులకు తెలియజేశారు. అప్పుడు యూదా రాజులు ఏసు పుట్టిన ప్రదేశానికి వచ్చి పరిశీలించగా ఆకాశం నక్షత్రం పెద్ద వెలుగుతో ప్రత్యక్షమవుటం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. అప్పుడే ఏసు పుట్టుకతో ప్రపంచ రక్షకుడుగా బెత్లెహేము పురం ప్రజలు ప్రకటించారు. క్రీస్తు యేసు తన అనుచరులు అందర్నీ అన్ని పాపాల నుండి శుద్ధి చేశాడు. బెత్లెహేములో పుట్టిన ఏసుప్రభు శుభవార్తను ముందుగా గమనించిన గొర్రెల కాపర్లు పట్టణానికి వెళ్లి విషయాన్ని అక్కడ ప్రజలకు తెలియజేశారు. అప్పుడు బెత్లెహేంపురంలో ప్రజలు వచ్చి చూసి ఈ కుమారుడు దైవ కుమారుడిగా విశ్వసించారు. ఆరోజే డిసెంబర్ 25 క్రిస్టమస్ గా యావత్ ప్రపంచంలో ఆయన జన్మదినం వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

---

## ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

### సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 నినాదం :** ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడిరచింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

---

## నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

- **కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన**
- **ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి**

**భోపాల్, డిసెంబర్ 24 నినాదం :** ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడిరచారు.

నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడిరచారు. ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరువు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ కింద పన్నా టైగర్ రిజర్వ్‌లోని కెన్ నదిపై 77 మీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోమీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు. డ్యాంలో 2,853 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రధాని మోడీ సమక్షంలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి మంత్రి త్రైపాక్షిక అవగాహన ఒప్పందం జరిగింది. మార్చి 22, 2021న సంతకాలు చేసుకున్నారు.

---

## బైక్‌ను ఢీకొట్టి 100 మీటర్లు ఈడ్చికెళ్లిన ట్రక్

- **సోషల్ మీడియాలో వీడియో వైరల్**

**లక్నో, డిసెంబర్ 24 నినాదం :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అతివేగంగా వెళ్తున్న ట్రక్కు ముందు వెళ్తున్న బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. అనంతరం 100 మీటర్ల వరకూ అలాగే ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆగ్రాలోని వాటర్ వర్క్స్ రోడ్డులో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా.. వెనుకనుంచి అతివేగంగా వస్తున్న ఓ ట్రక్కు వెనుక నుంచి బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో ట్రక్కు ముందు భాగంలో బైక్‌తోపాటు ఆ ఇద్దరు యువకులు చిక్కుకుపోయారు. ఓ యువకుడి తల ట్రక్ ముందు టైరుకు అడుగు దూరంలో ఉంది. ఆ ఇద్దరు యువకులు ప్రాణ భయంతో కాపాడండి అంటూ కేకలు వేస్తున్నా ట్రక్కు డ్రైవర్ అవేవీ పట్టించుకోకుండా వేగంగా వెళ్లసాగాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఈ తతంగాన్నంతా గమనించి ట్రక్కును ఓవర్‌టేక్ చేసి ఆపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆ ఇద్దరు యువకులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు వచ్చే సరికి ఆ ట్రక్కు డ్రైవర్‌కు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడిరచారు.

### మానకొండూరు పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పోలీసు కమీషనర్ తో పాటు మానకొండూరు పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

**-స్విమ్స్ హాస్పిటల్‌కి జాతీయ హొదా కోసం కేంద్రానికి వినతి**

**-భక్తులకు దర్శనం, వసతి సౌకర్యాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు**

**-తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఏర్పాటుకు నిర్ణయం**

**-అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బంది**

**-ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు**

**తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు**

**వివరాలు వెల్లడిరచిన టీటీడీ ఈవో శ్యామలరావు**

తిరుమల : తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హొదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడిరచారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హొటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన విరీడియాతో మాట్లాడారు. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. తిరుమలలో వున్న హొటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని.. అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తామని టీటీడీ ఈవో తెలిపారు. విరీడియా సమావేశంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు కూడా పాల్గొన్నారు.

# అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**-హాజరైన రెండు మండలాల క్రైస్తవులు**

**-క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో మంగళవారం జమ్మికుంట, వీణవంక మండలాల క్రైస్తవ కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున తహశీల్దార్ అధికారుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం కు చెందిన ముఖ్య సందేశాకులు దార రాంబాబు పండుగను ఉద్దేశించి క్రీస్తు యొక్క ప్రేమ సందేశాన్ని క్రైస్తవ భక్తులకు శాంతి సందేశాన్ని బోధించారు..అనంతరం సహపంక్తి బోజనాలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు వీణవంక తహసిల్దార్ శ్రీనివాస్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ పలువురు కార్యాలయ సిబ్బంది తోపాటు హుజూరాబాద్ నియోజకవర్గం క్రైస్తవ అధ్యక్షులు తాళ్లపల్లి జాషువా, జమ్మికుంట వీణవంక మండలాల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు డి రవీందర్, కేవై స్టీఫెన్ రాజు,అశోక్,సత్య రాజు, సీమోను బాబు  సిహెచ్ ఆనందం, రెండు మండలాల క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అంగట్లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మహిళ

**-స్పందించిన పోలీసులు దొరికిన సెల్ ఫోన్**



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం న్యూస్)** : జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతలో ఆబాది జమ్మికుంట లోని ఒక రైస్ మిల్లులో పనిచేసే మహారాష్ట్ర కు చెందిన లక్ష్మీ అనే మహిళ తన సెల్ఫోన్ పోగొట్టుకుంది. దానిని ఎవరో దొంగలించారని వెంటనే జమ్మికుంట పోలీసులను సంప్రదించగా స్పందించిన పోలీసులు లొకేషన్ ద్వారా ఫోన్ ను గుర్తించి సెల్ఫోన్ ను బాధిత మహిళలకు అప్పగించిన జమ్మికుంట పోలీసులు. ఫిర్యాదు పై స్పందించి వెంటనే సెల్ ఫోన్ ను లోకేషన్ ద్వారా గుర్తించి మహిళకు అందించిన హెడ్ కానిస్టేబుల్ సంపత్ కానిస్టేబుల్ ఖదీర్ ను సిఐ వరగంటి రవి అభినందించారు.

## థియేటర్ ఘటనలో రాజకీయాలు మానాలి

**-అల్లు అర్జున్‌కు వేధింపుల వెనక మరో మతలబు**

**-సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎంపి డికె అరుణ**

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్ తొక్కి సలాట దుర్ఘటన అం శాన్ని రాజకీయం చేయ డం మానుకోవా లని, లేనిపక్షంలో సినీ పరిశ్రమపై ప్రభుత్వ వేధింపులుగా భావించాల్సి వస్తుందని భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అభిమానులుగా వెళ్లిన కుటుంబంలో తల్లి రేవతి చనిపోవడం, కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమన్నారు. సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో ఆలోచించకుండా ముగింపు పలకాలని కోరారు. ఇకపోతే అల్లు అర్జున్, ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. డిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిరదని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గెట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

### -రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు

### -కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ

**హైదరాబాద్ :** కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత విరీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టా÷%-%గ్గం÷ట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన

## మధ్యధరా సముద్రంలో రష్యా నౌక మునక

**మాస్కో, డిసెంబర్24(నినాదం న్యూస్):** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ విరీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

## రామేశ్వరం ఆలయం వద్ద కలకలం

### -బట్టలు మార్చుకునే గదిలో సీసీ కెమెరాలు



**చెన్నై:** తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది. మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత సమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడిరచారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం




**హైదరాబాద్,డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోక్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## హిమాచల్‌లో భారీగా కురుస్తున్న మంచు



**న్యూఢిల్లి, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** ప్రముఖ కొండ ప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా మంచు కురుస్తోంది. అక్కడ ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. ఇళ్లు, రహదారులు, వాహనాలు, చెట్లపై భారీగా హిమపాతం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీ, రాజధాని సిమ్లా సహా తదితర ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోయింది. దీంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మంచు పరిస్థితుల దృష్ట్యా అధికారులు పలు రహదారులను మూసివేశారు. మూడు జాతీయ రహదారులు సహా 174 రోడ్లను మూసివేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం



**విశాఖపట్టణం, డిసెంబర్ 24(నినాదం న్యూస్):** పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసా గుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోవిరీటర్లు, గరిష్టంగా 55 కిలోవిరీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఎంపీ నిధుల ప్రొసీడింగ్ అందజేత

**మెట్ పల్లి, డిసెంబర్ 24 :** మెట్ పల్లి మండలం జగ్గాసాగర్, రామలచక్కపేట్ గ్రామాలకు సంబంధించిన పెద్దమ్మ తల్లి ఆలయానికి నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుండి రూ.4 లక్షలు మంజూరైనట్టు భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ దానికి సంబందించి ప్రొసీడింగ్ పత్రాన్ని ముద్దిరాజ్ కులాసంఘానికి అందజేశారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్

### బిల్లుపై తొలిసారి సమావేశం




**న్యూఢల్లీ, డిసెంబర్ 24 (నినాదం న్యూస్):** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడిరచారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

**మెట్ పల్లి, డిసెంబర్ 24 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు.మంగళవారం ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ రచించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాన్ని,అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ తీర్పులను పాటించని వారికి 6 నెలల పాటు జైలు శిక్షతో పాటు,జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సీనియర్ సిటీజేన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, వెల్మల ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ సాధించేనా?

ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న టీమిండియా డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఈ బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌లో కన్నడిగు కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ పూర్తి చేసే అవకాశం ఉంది. నిజానికి, ఇప్పటివరకు ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా అత్యంత ప్రభావవంతమైన, విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌లలో కేఎల్ రాహుల్ ఒకడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్ తర్వాత ఏ బ్యాట్స్‌మెన్ అయినా నిలకడగా రాణించాడంటే అది రాహుల్ మాత్రమే. సిరీస్ ప్రారంభానికి ముందు రాహుల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడంపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, ఇప్పుడు అందరూ అతనిని ప్రశంసిస్తున్నారు. రాహుల్ ఇప్పటివరకు కొన్ని బలమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కానీ, అతని బ్యాట్ నుంచి ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, మెల్ బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో టెస్టులో రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేసే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో ఇప్పటికే రెండు బలమైన అర్ధసెంచరీలు సాధించిన రాహుల్ నుంచి ఇప్పుడు భారీ ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. బహుశా ఈ నిరీక్షణ మెల్‌బోర్న్‌లోనే ముగుస్తుంది. నిజానికి, రాహుల్ గత రెండు వరుస బాక్సింగ్ డే టెస్టుల్లో సెంచరీ సాధించగా, ఇప్పుడు మూడో టెస్టులో సెంచరీ పూర్తి చేస్తే రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేస్తాడు. గతంలో దక్షిణాఫ్రికాలో జరిగిన 2 బాక్సింగ్ డే టెస్టుల్లో రాహుల్ రెండు సెంచరీలు సాధించాడు. 2021లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 123 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన రాహుల్.. ఆ



తర్వాత గతేడాది 2023లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 101 పరుగులు చేశాడు. ఈ రెండు టెస్టుల్లోనూ టీమిండియా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు. యాదృచ్ఛికంగా, రెండు మ్యాచ్‌లు సెంచూరియన్‌లోనే జరిగాయి. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో రాహుల్ ఈ విజయాన్ని పునరావృతం చేస్తే హ్యాట్రిక్ సెంచరీ రికార్డును లిఖించనున్నాడు. ఆశ్చర్యకరంగా, రాహుల్ టెస్టు కెరీర్ ఇదే బాక్సింగ్ డే టెస్టుతో ప్రారంభం కావడం ఇక్కడ గమనార్హం. అతను డిసెంబర్ 2014లో బాక్సింగ్ డే నాడు తన టెస్టు అరంగేట్రం చేశాడు. అయితే, ఆ మ్యాచ్ మెల్‌బోర్న్‌లో మాత్రమే జరిగింది. ఇందులో రాహుల్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 1 పరుగు మాత్రమే చేశాడు.

## నా సృజనాత్మకతకు భవిష్యత్తు లేదు

**-అందుకే రిటైర్మెంట్ ప్రకటించా**
**-టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**



తనలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనిపించడంతోనే రిటైర్మెంట్ ప్రకటించానని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియాతో కలిసి ఆసీస్ పర్యటనకు వెళ్లిన అశ్విన్.. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం ఆకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. దాంతో అందరూ అవాక్కయ్యారు. ఇంత త్వరగా.. సిరీస్ మధ్యలో అశ్విన్ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడని తర్జన భర్జనలు పడ్డారు. ఏదో అసంతృప్తితోనే తప్పుకున్నాడని కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అశ్వినే స్వయంగా తన రిటైర్మెంట్ గల కారణాన్ని వెల్లడించాడు. ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఏ విషయాన్నైనా పెద్దగా సాగతీయను. జీవితంలో ఏ రోజు కూడా అభద్రతా భావానికి గురి కాలేదు. ఈ రోజు నాకు దక్కింది. రేపు కూడా నా వద్దే ఉంటుందని ఏ మాత్రం నమ్మను. ఈ ఆలోచన విధానమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను చాలా పెద్దగా ఆలోచిస్తాను. నా గురించి జనాలు సంబరాలు చేసుకుంటున్నారంటే అస్సలు నమ్మను. నా కంటే ఆటే గొప్పదని భావిస్తాను. నా రిటైర్మెంట్‌పై నేను చాలా సార్లు ఆలోచించాను. ఏ రోజైనా నిద్ర లేవగానే నాలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనుకుంటే అదే రోజు నేను ఆటను వదిలేస్తాను. హఠాత్తుగా ఎందుకో నాకు ఆ రోజు అలాగే అనిపించింది. అందుకే వదిలేశాను. ఆట కోసం నా సర్వస్వం ఇచ్చాను. గత కొన్నేళ్లుగా విభిన్నమైన నైపుణ్యాలు, ప్రతిభతో చాలా క్రికెట్ ఆడాను. నా ఆట గురించి ఇతరులకు చెప్పగలగడం చాలా ప్రత్యేకమైంది. మనల్ని మనం అన్వేషించుకొంటేనే అది సాధ్యమవుతోంది. ఆట గురించి మాట్లాడే విస్తృతమైన పరిజ్ఞానాన్ని నాకు ఇచ్చింది. రిటైర్మెంట్ ప్రకటించినందుకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. ఎందుకంటే అది పూర్తిగా నా నిర్ణయం. క్రికెట్ నాకు చాలా ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇతర కెప్టెన్ల కన్నా ధోనీ సారథ్యం విభిన్నంగా ఉంటుందని చెప్పాడు.'ధోనీ ప్రాథమిక విషయాలను బాగా చేస్తాడు. కానీ, చాలా మంది కెప్టెన్లు వాటిని పెద్దగా పట్టించుకోరు. దాంతో మ్యాచ్ వారికి సమస్యగా మారిపోతుంది. ధోనీ బౌలర్ చేతికి బంతిని ఇస్తూనే అవసరమైన ఫీల్డింగ్ పేటుకోమని చెబుతాడు. అందుకు తగ్గట్లు బంతులు వేయమంటాడు. కొన్నిసార్లు బ్యాటర్లు.. బౌలర్ల లూజ్ డెలివరీలను బౌండరీ బాదినా ఏమనడు. బౌలింగ్ నుంచి తప్పించడు. కానీ నా బౌలింగ్‌లో ఎవరైనా కట్ లేదా డ్రైవ్ షాట్ ఆడితే మాత్రం ధోనీ కోప్పడుతాడు. బౌలింగ్ కూడా ఇవ్వడు. ఇలాంటి ప్రాథమిక విషయాల్లో ధోనీ కఠినంగా ఉంటాడు కాబట్టే ధోనీ సక్సె స్ అయ్యాడు.'

## జట్టుకు మేలు చేసే నిర్ణయం తీసుకుంటాం

**-నాలుగో టెస్ట్‌లో ఓపెనర్ ఎవరనేది సీక్రెట్**
**-టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే నాలుగో టెస్ట్‌లో టీమిండియా ఓపెనర్ ఎవరో? అనేది సీక్రెట్ అని కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. జట్టుకు మేలు చేసే నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. తన గాయం చిన్నదని, ఫిట్‌గా ఉన్నానని స్పష్టం చేశాడు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా.. రోహిత్ శర్మ మోకాలికి బంతి బలంగా తాకింది. దాంతో ఫిజియోతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకున్నాడు. ఈ క్రమంలోనే నాలుగో టెస్ట్ రోహిత్ ఆడుతాడా? లేదా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. నాలుగో టెస్ట్ నేపథ్యంలో రోహిత్ శర్మ మంగళవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన గాయానికి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చాడు. తీవ్రమైన గాయం కాదని, తన మోకాలు బాగానే ఉందని చెప్పాడు. 'నా గాయం చిన్నదే. నేను ఫిట్‌గానే



ఉన్నాను. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆలోచించకండి. కొన్ని విషయాలు బయటపెట్టాలి. మరికొన్ని దాచిపెట్టాలి. జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాం. టీమిండియా ఓపెనర్ ఎవరో? అనేది సీక్రెట్. విరాట్ కోహ్లీ తన ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమించే ప్రయత్నం చేస్తున్నాడు. యశస్వి జైస్వాల్ సహజ శైలిలో ఆడుతాడు. అతనికి స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇవ్వాలి. అతను మా అందరి కంటే తన బ్యాటింగ్‌ను బాగా అర్థం చేసుకుంటాడు.'అని రోహిత్ శర్మ తెలిపాడు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న శుభ్‌మన్ గిల్‌కు కూడా రోహిత్ అండగా నిలిచాడు.'అడిలైడ్ వేదికగా జరిగిన టెస్ట్‌లో శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ భారీ స్కోర్లుగా మల్చలేకపోయాడు. మా కుర్రాళ్ల ఆశావహుల్లో గిల్ ఒకడు. ప్రతీసారి భారీ స్కోర్లు చేయడం అంత సులువైన పనికాదు. గిల్ నాణ్యమైన ఆటగాడు. అతను బ్యాటింగ్‌ను అర్థం చేసుకుంటాడు. భారత జట్టులోకి రాకముందు అతను చాలా పరుగులు చేశాడు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.రిషభ్ పంత్ ఫామ్‌పై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రోహిత్ శర్మ తెలిపాడు. 'ఇటీవల రిషభ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రాన అతనిపై ఓ నిర్ణయానికి రావడం సరికాదు. ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. భారత ఆటగాళ్లంతా ఒకే పడవలో ఉన్నారు. వారు చేసే పనిని క్లిష్టతరం చేయాల్సిన అవసరం లేదు. జట్టు కోసం ఏం చేయాలో వారికి బాగా తెలుసు.'అని రోహిత్ బదులిచ్చాడు.

## అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి గొంగడి త్రిష

మహిళల అండర్ 19 టీ20 ప్రపంచకప్ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మహిళా సెలెక్షన్ కమిటీ మంగళవారం వెల్లడించింది. ఈ జట్టుకు నిక్కీ ప్రసాద్ సారథ్యం వహించనుండగా.. సానికా చల్కే డిప్యూటీగా వ్యవహరించనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు అమ్మాయిలకు ఈ జట్టులో చోటు దక్కింది.హైదరాబాద్‌కు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతితో పాటు విశాఖపట్టణానికి చెందిన షబ్నమ్ అండర్ 19 ప్రపంచకప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన మహిళల అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో ఈ ముగ్గురు మెరుగైన ప్రదర్శన చేశారు. గొంగడి త్రిష హాఫ్ సెంచరీతో చెలరేగి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకుంది. అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి ఇద్దరు వికెట్ కీపర్లను తీసుకున్నారు. మరో ముగ్గురు ప్లేయర్లను స్టాండ్ బైగా ఎంపిక చేశారు. మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఈ టోర్నీ జరగనుంది. మొత్తం 16 జట్లు బరిలోకి దిగగా.. నాలుగు గ్రూప్‌లు విభజించారు. ప్రతీ గ్రూప్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు క్వాలిఫై అవుతాయి. సూపర్ సిక్స్‌లో రెండు గ్రూప్‌ల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి. గ్రూప్-ఏలో మలేసియా, శ్రీలంక, వెస్టిండీస్‌తో ఉన్న భారత్ ఉంది. జనవరి 19న వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 21న మలేసియా రెండో మ్యాచ్, జనవరి 23 శ్రీలంకతో మూడో మ్యాచ్‌లో తలపడనుంది. అండర్ 19 స్థాయిలో ఇది రెండో మహిళా టీ20 ప్రపంచకప్ కాగా.. 2023లో జరిగిన అరంగేట్ర అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచింది. భారత జట్టు: నిక్కీ ప్రసాద్(కెప్టెన్), సానికా చల్కే(వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, కమిలిని జి(వికెట్ కీపర్), భవికా అహిరె(వికెట్ కీపర్), ఈశ్వరి అవసరె, మిథిలా వినోద్, జోషితా వీజే, సోనమ్ యాదవ్, పర్ణికా సిసోదియా, కేసరి ధృతి. ఆయుషి, శుక్లా, ఆనందితా కిశోర్, షబ్నమ్, వైష్ణవ్వి స్టాండ్ బై ప్లేయర్లు:నందన, ఐరా, అనధి



# పీలింగ్స్

## డ్యాన్స్ అసౌకర్యంగా అనిపించింది: రష్మిక

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొచ్చింది. వివాదాల నడుమ విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజు రూ. 294 కోట్ల వసూళ్లు రాబట్టింది. దీంతో ఇండియన్ సినిమా చరిత్రలో మొదటిరోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా పుష్ప 2 నిలిచింది. ఓవరాల్‌గా 14 రోజుల్లోనే ఈ సినిమా రూ.1500 కోట్లు కలెక్ట్ చేసినట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. పుష్ప భార్యగా నటించిన రష్మిక మందన్నకు కూడా మంచి పేరొచ్చింది. పీలింగ్స్ సాంగ్‌తో ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పెట్టేసింది. తాజాగా ఈ భామ ఈ సాంగ్‌పై రియాక్ట్ అయింది.
పీలింగ్స్ సాంగ్ రష్మిక మాట్లాడుతూ.. సినిమా రిలీజ్‌కు కొద్ది రోజుల ముందే ఈ పాటను షూట్ చేసినట్టు ఈ భామ తెలిపింది. 5 రోజుల్లోనే ఈ పాట కంప్లీట్ చేసినట్టు రష్మిక చెప్పుకొచ్చింది. అయితే అల్లు అర్జున్ గారితో డ్యాన్స్ చేస్తున్నందుకు మురిసిపోయాను. కానీ, స్టార్టింగ్ కొంచెం భయంగా, అసౌకర్యంగా అనిపించింది. సాధారణంగా నన్ను ఎవరైనా ఎత్తుకుంటే నాకు చాలా భయమేస్తుంది. పాటలో అల్లు అర్జున్ సర్ ఎత్తుకుని స్టెప్పేసినప్పుడు బాగా భయపడ్డాను కానీ ఆ తర్వాత నార్మల్‌గా అనిపించిందని రష్మిక మందన్న చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక చేసిన ఈ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.